31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 25 అక్టోబర్ 2025 పేజీలు : 8

## జగిత్యాల పట్టణ మాస్టర్ ప్లాన్ పై సమీక్ష



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 24 :** జగిత్యాల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజా గౌడ్ చాంబర్లో శుక్రవారం జగిత్యాల పట్టణ మాస్టర్ ప్లాన్పై డిబిసిపి జాయింట్ డైరెక్టర్ అశ్విని, రీజినల్ ఆఫీస్ ఏడీ జ్యోతి, జగిత్యాల మున్సిపల్ అధికారులతో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల మాస్టర్ ప్లాన్ నిబంధనల ప్రకారం,రైతులు,ఇతరులకు ఇబ్బందులు కల్గకుండా రూపొందించాలని, రిక్రియేషన్ జోన్, ఇండస్ట్రీయల్ జోన్ల విషయంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా రెవెన్యూ అధికారులతో చర్చించాలన్నారు.మాస్టర్ ప్లాన్ అనేది జగిత్యాల పట్టణ భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విధంగా ఉండాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, టిపివో శ్రీనివాస్, టిపిబివో శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

### విక్టోరియా పార్లమెంటును

## సందర్శించిన మంత్రి శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 24 :** ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా తెలంగాణ ఐటీ పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు,శుక్రవారం విక్టోరియా పార్లమెంటును సందర్శించారు.ఈ సందర్భంగా శ్రీధర్బాబుకు లెజిస్లేటివ్ కౌన్సిల్ గవర్నమెంట్ విప్ లీ తార్లామిస్, పార్లమెంటరీ సెక్రటరీ షీనా వాట్ ఘన స్వాగతం పలికారు. శాసన ప్రక్రియలు, పార్లమెంటరీ గవర్నెన్స్, పబ్లిక్ అకౌంట బిలిటీపై సుదీర్ఘంగా చర్చించారు. పారదర్శకత,జవాబు దారీతనం పెరగా లంటే పౌరుల భాగస్వామ్యం కీలకమని అన్నారు మంత్రి శ్రీధర్ బాబు. టెక్నాలజీ ఆధారిత, పౌర కేంద్రిత పాలన వైపు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. తెలంగాణ -విక్టోరియా ఇన్స్టిట్యూషనల్ కొలాబరేషన్ పెంచేందుకు చొరవ చూపుతామని మంత్రి తెలిపారు.అలాగే తెలంగాణలో అమలవుతున్న ప్రోగ్రెసివ్ లెజిస్లేటివ్ ప్రాక్టీసెస్, గవర్నెన్స్ రిఫార్మ్స్, డిజిటల్ ఇనీషియేటివ్స్ను విక్టోరియా ప్రతినిధులకు మంత్రి వివరించారు. ఇక... రాష్ట్రంపై విక్టోరియా నేతలు ప్రశంసల వర్షం కురిపించారు. తెలంగాణ రోల్ మోడల్ రాష్ట్రం అంటూ కొనియా డారు. ద్వైపాక్షిక సహకారం పెంపొందించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా విక్టోరియా ప్రతినిధులు హామీ ఇచ్చారు.

## పదో తరగతి విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించాలి

- చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 24 :** జగిత్యాల జిల్లాలోని పదవ తరగతి విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్లాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మండల విద్యాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు సూచించారు.కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, విద్యాశాఖ అధికారి కె.రాము తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన కార్యాచరణ ప్రణాళిక మేరకు సాయంత్రం ప్రత్యేక తరగతులను ఖచ్చితంగా నిర్వహించేలా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత పెరిగేలా నాణ్యతతో కూడిన బోధన జరిగేలా చూడాలని కోరారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ఉపాధ్యాయులు వ్యక్తిగత శ్రద్ధతో బోధించాలని సూచించారు. జిల్లాలో 7289 నుంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయబోతున్నట్లు తెలిపారు. ప్రత్యేక తరగతుల నిర్వహణ, సకాలంలో సిలబస్ పూర్తి, పోషకుల సమావేశాల నిర్వహణకు కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. నిర్దేశిత కార్యాచరణ ప్రణాళిక అమలు చేసి ఉత్తీర్ణత పెరగడానికి మెరుగైన బోధన అందించాలన్నారు. విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచడానికి ఉపాధ్యాయులు తీసుకుంటున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో పాఠశాలలో నిర్వహించే కార్యక్రమాలన్నింటినీ విజయవంతంగా, శ్రద్ధతో, బాధ్యతగా అమలు చేయాలని ఇటువంటి విషయాల్లో నిర్లక్ష్యం వహించరాదని, ఏమైనా సమస్యలుంటే తప్పనిసరిగా జిల్లా స్థాయిలో జిల్లా విద్యాధికారికి తెలుపాలని, వాటిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. క్షేత్రస్థాయిలో స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు, ఎంఈఓలు సీ గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారి వారు ఏ అంశాలు వెనుకబడి ఉన్నారో ఆయా అంశాల ప్రకారం ప్రణాళిక తయారు చేసుకొని వాటిపై పిల్లల మీద తల్లిదండ్రులకు కూడా అవసరమైతే ప్రత్యేక సమావేశాలు నిర్వహించి వారిని కూడా పిల్లలకు ప్రోత్సాహం అందించేలా చూడాలన్నారు. ప్రస్తుత సంవత్సరం అందరికీ జీరో పర్సెంట్ ఫెయిల్యూర్ టార్గెట్ గా ఉండాలని 100 శాతం విద్యార్థులు పాస్ అయ్యేలా ఎంఈవోలు, స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు ప్రత్యేక బాధ్యతలు తీసుకోవాలని

2లో

### డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి

## ప్రతి ఒక్కరూ సహకరించాలి

- పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం




**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 24 :** డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారాన్ని అందించాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అన్నారు. 'నషాముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కరీంనగర్లో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు.కళాశాల, పాఠశాల విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ ర్యాలీ కలెక్టరేట్ నుండి తెలంగాణ చౌక్ మీదుగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ వరకు కొనసాగింది. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఈ ర్యాలీలో పాల్గొని డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.అనంతరం పోలీస్ కమిషనరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ, నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలు దేశవ్యాప్తంగా జరుగుతున్నాయని,జిల్లాలో వినూత్న రీతిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.యువత,విద్యార్థులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడాన్ని ఆయన ప్రశంసించారు.వివిధ రకాల ఒత్తిళ్ల కారణంగా చాలా మంది డ్రగ్స్కు బానిసలవుతున్నారని, మత్తు పదార్థం మానసికంగా, శారీరకంగా తీవ్ర నష్టం చేస్తుందని తెలిపారు. ఒత్తిళ్లను అధిగమించేందుకు

2లో

## కోతపెట్టకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

- మంత్రి అడ్లూరి లక్ష్మణ్కుమార్ ఆదేశం
- మల్లాపూర్లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, అక్టోబర్ 24 :** రైతులు కష్టపడి పండించిన వరి దాన్యాన్ని ఎలాంటి కోతలు విధించకుండా కొనుగోలు చేయా లని,కొనుగోలు కేంద్రాల్లో రైతుల కు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా సంబంధిత అధికారులు చర్యలుచేపట్టాలనిరాష్ట్రసాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ ఆదేశించారు.ధర్మపురి నియోజకవర్గం పరిధి పెద్దపల్లిజిల్లా ధర్మారంమండలం మల్లాపూర్ గ్రామంలో శుక్రవారం వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు.పెద్దపల్లి జిల్లా కలెక్టర్,సివిల్ సప్లై అధికారులు ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు.సన్న వడ్ల కొనుగోలు రైతులకు ప్రభుత్వం బోనస్ అంద జేస్తుంద నిపేర్కొన్నారు. మిల్లర్లతో మాట్లాడే బాధ్యత అధికారులదేనని, రైతులను మిలర్లతో మాట్లాడు కోవాలనిచెప్పడం తగదనిమంత్రి అడ్లూరి స్పష్టం చేశారు.రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా,మీ అన్నగా నాదే బాధ్యతని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రైతులకుభరోస కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ,సంబంధిత అధికారులు,రైతులు పాల్గొన్నారు.



## రోడ్డు వెంట ప్రమాదకరంగా మారిన చెట్లను తొలగింపు

**-బిజెపి నేత ఉడుత కుమార్**



**చురకలు విలేఖరి వీణవంక అక్టోబర్ 24 :** వీణవంక మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో జమ్మికుంటకు వెళ్లే ప్రధాన రహదారి బ్రిడ్జ్ మూల మలుపు వద్ద ప్రమాదకరంగా మారిన ముళ్ళ చెట్లను అదే గ్రామానికి చెందిన బిజెపి పార్టీ నాయకుడు ఉడుత కుమార్ స్వచ్ఛందంగా లేబర్ సహాయంతో తొలగించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..పోతిరెడ్డిపల్లి గ్రామం నుండి నిత్యం జమ్మికుంటకు వెళ్లే వాహనాలకు మూలమలుపు వద్ద పెరిగిన చెట్ల వల్ల, ఎదురుగా వచ్చే వాహనాలు ఢీకొని పలుమార్లు ప్రమాదాలు జరిగిన,గ్రామ అధికారులు పట్టించుకోవడంలేదని,వాహనదారుల ప్రయాణం సురక్షితంగా జరగాలని స్వచ్ఛందంగా రోడ్డు వెంట ఉన్న చెట్లను తొలగించడం జరిగిందనీ తెలిపారు.

## డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

**మొదటి పేజీ తరువాయి...**స్నేహితులతో మాట్లాడడం, పుస్తకాలు చదవడం, సామాజిక సేవ వంటి అనేక మార్గాలు ఉన్నాయని సూచించారు.మత్తు పదార్థాల నివారణకు జిల్లాలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం పనిచేస్తోందని, డ్రగ్స్ నిర్మూలనకు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని సీపీ వివరించారు. డ్రగ్ సంబంధిత సమాచారం తెలిస్తే నిర్భయంగా పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థులకు, పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని అమరవీరుల దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. పోలీసు అమరవీరుల వారోత్సవాలలో ప్రజలను భాగస్వామ్యం చేసే ఉద్దేశ్యంతో అక్టోబర్ 31వ తేదీ వరకు పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో మరియు కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొనాలని ప్రజలను, ముఖ్యంగా విద్యార్థులను ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీమ్ రావ్, డి ఐ ఓ బి గంగాధర్, సిడిపిఓ సబిత, ఎన్ఎంబీఏ కమిటీ సభ్యులు పెండ్యాల కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించాలి



**మొదటి పేజీ తరువాయి...**తెలిపారు. శత శాతం ఫలితాలు సాధించేందుకు అధికారులు, ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. జాతీయస్థాయిలో జిల్లా స్థానం ర్యాంకింగ్ తక్కువగా ఉందని, క్షేత్రస్థాయిలో చేసే కార్యక్రమాలను తప్పనిసరిగా ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని, డాటాని అప్డేట్ చేస్తేనే జిల్లాస్థాయి.ర్యాంకింగ్ పెరుగుతుందని, ఎంఈఓలు, స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, సంబంధిత ప్రధానోపాధ్యాయులకు సూచించి ఆ విధంగా అప్డేట్ చేయించాలని, మధ్యాహ్న భోజన విషయంలో, టాయిలెట్స్ విషయంలో, పాఠశాల పరిశుభ్రత అంశాలలో ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదన్నారు. ఈ సమావేశంలో ఎంఈవో లు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, జిల్లా సమగ్ర శిక్ష కో-ఆర్డినేటర్లు, ఏపివోలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు రెండవ పిఆర్సిని ప్రకటించండి

**-ముజాహిద్ హుస్సేన్**



**చురకలు విలేఖరి,కరీంనగర్, అక్టోబర్, 24 :** రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు రెండో పిఆర్సి అమలు పరచడానికి వేతన సవరణ కమిటీ చైర్మన్ ఎన్ శివశంకర్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారికి నియమించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అప్పటినుండి అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అన్ని ఉద్యోగ సంఘాలు వారి వారి అభిప్రాయాలను నివేదికలను పి ఆర్ సి కమిషన్ చైర్మన్ ఎన్ శివశంకర్ గారి కి అందించటం జరిగింది వారు అందరు ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు ఇచ్చిన వినతి పత్రాలను అన్నిటిని పరిష్కరించి పిఆర్సి కమిషన్ చైర్మన్ ఎన్ శివశంకర్ తో పాటు కమిటీ సభ్యులందరూ ఒక నివేదిక తయారు చేయటం జరిగింది. ఆ నివేదిక రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ పట్టి విక్రమార్క రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావుకు అందించిన వెంటనే రెండోవ పిఆర్సి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ప్రకటించ వలసిన అవసరం ఎంతో ఉంది కానీ రెండో పి ఆర్ సి నివేదిక తయారై సంవత్సరం కరుస్తున్నప్పటికీ ఇప్పటి వరకు పిఆర్సి కమిషన్ చైర్మన్ ఎన్ శివశంకర్ ఎందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి అందించలేక పోతున్నారు కావున వెంటనే పిఆర్సి కమిషన్ ఎన్ శివశంకర్ పిఆర్సి కమిషన్కు సంబంధించిన నివేదిక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అందిం చాలని తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ పిఆర్సి కమిషన్ చైర్మన్ ఎన్ శివశంకర్కు విజ్ఞప్తి చేశారు మన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రభుత్వ ఉద్యోగులు రెండవ పిఆర్సి వెంటనే అమలు అవుతుంది కావచ్చని ఎదురుచూస్తున్నారు మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని రెండోవ పిఆర్సి నీ వెంటనే ప్రకటించి ప్రభుత్వ ఉద్యోగులకు శు భవార్త అందించాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ సీఎం సిఎస్ డిప్యూటీ సీఎం క్యాబినెట్ మంత్రులకు విజ్ఞప్తి చేశారు దాదాపు 2025 సంవత్స రము నుండి 2026 సంవత్సరంలోపు చాలామంది ప్రభుత్వ ఉద్యోగులు పదవి విరమణ అవుతున్నారు కనుక వారు రిటైర్మెంట్ అయ్యేవరకు రెండో పిఆర్సి తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రకటిస్తే పదవి విరమణ పొందుతున్న ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వ జీతాలు పెరిగే అవకాశం ఉంటుంది ఇక ఇంకా ఎప్పుడు పిఆర్సి తెలంగాణ రాష్ట్రంలో అమలవుతుందో అని ప్రభుత్వ ఉద్యోగు లు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు కావున ఇప్పటికైనా తెలంగాణ ముద్దుబిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి భట్టి విక్రమార్క రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు చొరవ తీసుకొని వెంటనే తెలంగాణ రాష్ట్రంలో రెండవ పిఆర్సి నివేదికను తీసుకొని వెంటనే అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేసి అసెంబ్లీలో రెండవ పిఆర్సి నివేదికను అందరి శాసనసభ్యుల సమక్షంలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిఆర్సి కమిషన్ అందజేసిన నివేదికను అందరు శాసనసభ్యుల సమక్షంలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలను పెంచడానికి ప్రకటన మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించాలని తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు.

# కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలి

**-ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విద్యుత్ కనెక్షన్, నీరు, టెంట్ వసతి కల్పించాలి**

**-గన్ని సంచులు, టార్పాలిన్ సమస్యలు రాకుండా ముందస్తుగా ఏర్పాట్లు చేసుకోవాలి**

**-ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్**

**-వివిధ శాఖల అధికారులతో సమీక్ష**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట అక్టోబర్ 24 :** ఈ ఖరీఫ్ సీజన్లో వరి ధాన్యం, పత్తి, మక్కలు ఇతర పంటల కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగాలని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ ఆదేశించారు. ఆయా పంటల ఉత్పత్తుల సేకరణ, చేయాలిసిన ఏర్పాట్లు తదితర అంశాలపై పౌరసరఫరాల శాఖ, సహకార శాఖ, ఐకెపి, మెప్మా, డీసీఎంఎస్ తదితర అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయం ఇంచార్జి కలెక్టర్ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ ఏడాది ఏఏ పంటల ఉత్పత్తి ఎంత వస్తుందని జిల్లా వ్యవసాయ అధికారిని ఇంచార్జి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.మొత్తం జిల్లాలో 238 కొనుగోలు కేంద్రాలు మంజూరు చేయగా, ఇప్పటివరకు 171 కొనుగోలు కేంద్రాలు ఐకెపి, పిఏసిఎస్, మెప్మా డిసిఎంఎస్ ఆధ్వర్యంలో ప్రారంభమ య్యాయని,మిగతావి వారం రోజుల్లోగా ప్రారంభిస్తారని ఆయా శాఖల అధికారులు ఇంచార్జి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడారు. ఈ ఏడాది దాదాపు నాలుగు లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వ్యవసాయ అధికారులు అంచనా వేశారని తెలిపారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రెండు లక్షల 70 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించనున్నామని వెల్లడించారు. ఈ మేరకు అన్ని కొనుగోలు కేంద్రాల్లో ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్లు, టెంట్లు, నీటి వసతి విద్యుత్ వసతి పక్కాగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలని సూచించారు. గన్ని సంచుల కొరతలేదని ఇంకా కావాల్సినవి తెప్పించాలని ఆదేశించారు.జిల్లాలో పత్తి కొనుగోళ్లకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలని సిసిఐ ఆధ్వర్యంలో రైతులకు కపాస్ కిసాన్ యాప్ పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. మక్కల కొనుగోలు కేంద్రాల ప్రారంభమయ్యాయని ఆయా మండలాల్లో రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్, డిఆర్డిఓ శేషాద్రి, డీసీ ఎస్ ఓ చంద్ర ప్రకాష్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, డీసీఓ రామకృష్ణ, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.



# తక్షణమే మెక్కజోన్న కొనుగోలు ప్రక్రియ చేపట్టాలి

**-మక్కలు చెన్ని పట్టాలనే నిబంధన పెట్టడం దారుణం**
**-జిల్లా కలెక్టర్ గారిని ఫోన్ ద్వారా కోరిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**





**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం అక్టోబర్ (24) :** తక్షణమే మెక్కజోన్న కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని,మక్కలు చెన్ని పట్టాలనే నిబంధన పెట్టడం దారుణమని జగిత్యాల జిల్లా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. ఈసందర్భంగా శుక్రవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో మెక్కజోన్న కొనుగోలు కేంద్రాన్ని కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ మార్కెట్ యార్డు లో దాన్యంను రైతులు,నాయకులతో కలిసి మార్కెట్‌యార్డును సందర్శించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు చరిత్రలోనే మొదటి సారి మక్కలకు చెన్ని పట్టాలని నిబంధన పెట్టడం దారుణమని, వెంటనే చెన్ని నిబంధనను రద్దు చేసి రైతులు పండిచిన మెక్కజోన్నను కోనుగోలు చేయ్యలని విజ్ఞప్తి చేసారు.మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కనీసం ఇప్పటికీ ఒక్క కిలో మక్కలు కూడా కొనలేదని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.వర్షాల వల్ల రైతులు తీవ్ర ఇబ్బంది అవుతుందని రైతులు నష్ట పోతున్నారని ,తక్షణమే కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో ఫోన్ ద్వారా కోరారు. ఎకరాకు 18 కాకుండా 25 క్వింటాళ్ల మక్కలు కొనుగోలు చేయాలనీ,చాల మంది రైతులు గల్ఫ్ లో ఉన్న కారణంగా తంబ్ పద్ధతి రద్దు చేయాలనీ కోరారు.ఈకార్యక్రమంలో తహశీల్దార్ వరప్రసాద్, మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్మరెడ్డి, సహకారసంఘ చైర్మన్ బద్దం గోపి,నాయకులు ఎలాల దశరథ్ రెడ్డి,నేమురి సత్యనారాయణ,జాజల జగన్ రావు, ఎలేటి చిన్నరెడ్డి,గుడ రాంరెడ్డి, దోంతుల తుక్కరాం, దోమకొండ చిన్న రాజన్న సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దళితుల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తే సహించేదలేదు



**చురకలు విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 24 :** ఆత్మగౌరవం కంటే తమకు ఏది ముఖ్యం కాదని, దళిత జాతి ఆత్మ గౌరవానికి ఆటంకం కలిగితే ఎంతటి పోరాటానికైనా సిద్ధ మని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, నాయకులు స్పష్టం చేశారు.ఆత్మగౌరవ విషయంలో రాజీపడటమంటే ప్రాణంలేని నిర్జీవంతో సమానమని అభిప్రాయపడ్డారు. శు క్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సమావేశం నిర్వహించారు.ముఖ్య అతిథులుగా ఎంఎస్పీ, జిల్లా అధ్యక్షులు దుమల గంగారం మాదిగ ఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ మాదిగ హాజరై మాట్లాడారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయిపై జరిగిన దాడి దేశంలోని దళిత ప్రజలందరిపై జరిగిన దాడిగా చూస్తున్నామని,ఇది దేశ ప్రజాస్వామిక విలువలపై,రాజ్యాంగ స్ఫూర్తిపై దాడి జరిగినట్లేనని వీరు అన్నారు.జస్టిస్ గవాయిపై జరిగిన దాడిని నిరసిస్తూ నవంబర్,01నహైదరాబాద్‌లో దళితుల ఆత్మగౌరవ మహా నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని వారు పిలుపు నిచ్చారు.కోర్టులో విచారణ జరుగుతున్నప్పుడు చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయి పై రాకేష్ కిషోర్ అనే అతను ఒక అడ్వకేట్ అయి ఉండి బూటును విసిరేశాడు. రాకేష్ కిషోర్ అడ్వకేట్ వృత్తిని రద్దు చేయాలని, కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ మాదిగ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి లక్ష్మణ్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు భువనగిరి కిషన్ మాదిగ, జిల్లా కార్యదర్శి సాంగేపు ముత్తు, ఉమెన్ రైట్స్ రాష్ట్ర నాయకులు నక్క గంగారం,జగిత్యాల నియోజకవర్గం ఇన్చార్జి బొల్లారపూ దివాకర్, మాదిగ, పట్టణ ప్రధాన కార్యదర్శి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# కార్తీకమాసంలో అమ్మవారి దర్శనం ఎంతో ప్రాశస్త్యం

**-లలితమాత ఆలయ ఫౌండరీ ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప**



**చురకలు విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 24 :** కార్తీకమాసం చాలా విశిష్టమైనదని , ఈ మాసంలో అమ్మవారు, శివుడిని దర్శనం చేసుకుంటే మంచి జరుగుతుందని 108 శ్రీచక్ర సహిత శ్రీ లలితమాత ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప అన్నారు. లలితామాత ఆలయం,శ్రీ సూర్య ధన్వంతరి ఆలయాల్లో శుక్రవారం సుహాసినీలు ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించారు. జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకొని, మాతలు అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం గావించారు.పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచన ములతో సత్కరించారు. జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని శ్రీ చక్ర సహిత లలితామాత ఆలయంలో ఫౌండరి ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప ఆధ్వర్యంలో మహిళలు లలితా సహస్రణామ పారాయణం చేసి, శ్రీ చక్రాలకు కుంకుమ పూజలు చేయగా చెల్లం స్వరూప మరకత శ్రీ చక్రానికి భక్తి శ్రద్ధాలతో కుంకుమ పూజ చేశారు. అనంతరం అన్నప్రసాధ వితరణ చేశారు. అనంతరం స్వరూప మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత దొరుకుతుందన్నారు.అందుకే భక్తులు ఆలయాలు సందర్శించి భక్తి భావం పెంపోందించుకోవాలని స్వరూప సూచించారు. ఈ కార్యక్రమంలో పొలాస ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, మహేందర్, సత్తయ్య, డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, గంగాధర్,ఉటూరి కళ్యాణి, హరిత, ఉటూరి అర్చన, వోడ్నాల లత, శ్వేత, భీమేశ్వరి, యశోద, గంగమ్మ, గంగమ్మ, అర్చకులు శ్రీహరి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయించిన కేసులో నిందితులకు జైలుశిక్ష

**చురకలు ప్రతినిధి,జగిత్యాల,అక్టోబర్ 24 :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో 2021లో గంజాయి మొక్కలు పెంచి, సరఫరా చేస్తూ విక్రయించిన గిద్దె వినోద్, జాదవ్ రంజిల్లలకు ఏడేళ్ల జైలుశిక్ష, ఒక్కొక్కరికి రూ.20వేల జరిమానా విధిస్తూ శుక్రవారం న్యాయమూర్తి నారాయణ తీర్పు వెలువరించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 2021 అక్టోబర్ 25న వద్దకొండ గ్రామ శివారులో ఇద్దరు వ్యక్తులు గంజాయి కలిగి ఉన్నారని అప్పటి ఇబ్రహీంపట్నం ఎస్ఐ రాజప్రమీల తహసీల్దారు సమాచారం అందించి తనిఖీలు నిర్వహించారు. ఇద్దరు వ్యక్తుల వద్ద 2200 గ్రాముల గంజాయి, ఓ కారు, రూ.5వేల నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నిందితులైన గిద్దె వినోద్, బాదవ్ రంజిత్లు గంజాయి కొనుగోలు చేసి ఇబ్రహీంపట్నం,మెట్పల్లి ప్రాంతాల్లో విక్రయించే వారన్నారు. జాదవ్ రంజిత్ తన వ్యవసాయ క్షేత్రంలో గంజాయి సాగు చేసి ఇతరులకు విక్రయించి అక్రమంగా డబ్బులు సంపాదించేవాడని తెలిసారు. నిందితులను కోర్టులో హాజరుపర్చగా, కేసును విచారించిన న్యాయమూర్తి నారాయణ నిందితులపై నేరం రుజువు కావడంతో ఇద్దరు నిందితులకు ఏడేళ్ల జైలుశిక్ష, ఒక్కొక్కరికి రూ.20వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారని తెలిపారు. ఈ కేసులో నిందితులకు జైలుశిక్ష పడటంతో కృషి చేసిన అప్పటి మెట్పల్లి సీఐ ఎల్.శ్రీను, ఎస్ఐ రాజప్రమీలా, పిసి కె.మల్లికార్జున్, సిఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ రంజిత్, సిఎంఎస్ కానిస్టేబుల్ రాజు నాయక్లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

## గొల్లపల్లి పిఎస్‌లో ఓపెన్ హౌజ్ కార్యక్రమం



**చురకలు విలేకరి,గొల్లపల్లి, అక్టోబర్ 24 :** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం గొల్లపల్లి ఎస్ఐ కృష్ణాసాగర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గొల్లపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు హాజరై ఎస్హెచ్ఓ ఆఫీస్,రిసెప్షన్ సెంటర్,లాకప్,బెల్ ఆఫ్ ఆర్మ్, విహెచ్ఎఫ్ సెట్, డయల్ 100ల గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎస్ఐ కృష్ణాసాగర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని,ఉన్నత లక్ష్యాలను ఎంచుకోని లక్ష్యాలకు అనుగుణంగా చదవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



**చురకలు విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 24 :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో కరీంనగర్లో నిర్వహించిన టేబుల్ టెన్నిస్ రాష్ట్రస్థాయి పోటీలలో జగిత్యాలకు చెందిన ఎస్ఎం అకాడమీ విద్యార్థులు గోపు మణిదీన్ రెడ్డి, బిడిగే అభిరామ్, మోక్షప్రద అండర్ 17 విభాగంలో అత్యంత ప్రతిభ కనబరచి నవంబర్ నెలలో ఖమ్మంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. జోనల్ స్థాయిలోనే జగిత్యాల జిల్లా ఓవరాల్ సెకండ్ ఛాంపియన్ గా నిలిచారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఎస్ఎం అకాడమీ జనరల్ సెక్రటరీ, కోచ్ పోడేటి శ్రీకాంత్, జగిత్యాల జిల్లా ఎస్ఎం టేబుల్ టెన్నిస్ అకాడమీ సభ్యులు అభినందించారు.

# కెసిఆర్ హయాంలో తెలంగాణలో వెయ్యి గురుకులాలు ఏర్పడ్డాయి

**-కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అక్టోబర్ (24) :** తెలంగాణ రాష్ట్రం లో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు హయం లో వెయ్యి గురుకులాలు ఎర్పాటు అయ్యయని జగిత్యాల జిల్లా కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.శు క్రవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలోమండలం లోని అయాగ్రామలకు చెందిన లబ్ధిదారులకు రుపాయలు 45 లక్షల 5వేల 220 రూపాయల విలువగల 45 కల్యాణలక్ష్మి, షాదీ ముబారాక్ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ లబ్ధిదారులకు స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కెసిఆర్ హయాంలో తెలంగాణలో వెయ్యి గురుకులాలు ఏర్పడ్డాయని, మెదక్‌లో ఒక్క గురుకులం నుంచే 15 మంది పిల్లలు ఎంబిబిఎస్ సీట్లు సాధించారని ఇదే తెలంగాణ గర్వకారణమన్నారు. తెలంగాణ రాష్ట్రం లో గర్భవతి అయిన తల్లి, బిడ్డ ఆరోగ్యాన్ని కాపాడేందుకు కెసిఆర్ కిట్ ప్రారంభించామని,రైతులకు 24 గంటల కరెంటు, ప్రతి ఇంటికి నీళ్లు అందించామని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు వచ్చే 100 ఏళ్లకు తెలంగాణకు దిక్కు అవుతుందన్నారు .రేవంత్ రెడ్డి పని మాత్రం ఒక్కటే కేసిఆర్ ను తిట్టడం తప్ప అభివృద్ధి చేయట్లేదన్నారు.కేసిఆర్ చాలా పథకాలు ప్రవేశపెట్టారని, రైతులకు రైతు బంధు రైతు భీమా వంటి పథకాలు ప్రారంభించారన్నారు.కాంగ్రెస్ అభివృద్ధి లో వెనక పడుతుందని సుచించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ వరప్రసాద్ పలుగ్రామల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో మెగా రక్తదాన శిబిరం

**-ముఖ్య అతిథిగా పాల్గొన్న డీఎస్పీ అడ్డూరి రాములు**




**చురకలు ప్రతినిధి కోరుట్ల, అక్టోబర్ 24 :** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించు కొని కోరుట్ల పోలీస్ స్టేషన్‌లో శు క్రవారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మెటపల్లి డీఎస్పీ అడ్డూరి రాములు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పోలీసులు ప్రజల రక్షణ కోసం నిరంతరం సేవలు అందిస్తారని దేశ రక్షణలో శాంతిభద్రతల పరిరక్షణలో అమరవీరులు చేసిన త్యాగాలు ఎల్లప్పుడూ స్మరణీయమని పేర్కొన్నారు.రక్తదాన శిబిరంలో కోరుట్ల పట్టణానికి చెందిన యువకులు సామాజిక కార్యకర్తలు పాల్గొని మానవతా విలువలను ప్రతిబింబిం చారు.సుమారు 100మంది యువకులు రక్తదానం చేశారు.సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు,సబ్ ఇన్స్పెక్టర్ మంద చిరంజీవి స్వయంగా రక్తదానం చేశారు.ఈ శిబిరం ద్వారా సేకరించిన రక్తాన్ని బ్లడ్ బ్యాంకుకు అందజేశారు. అత్యవసర సమయాల్లో పేదలకు అవసరమున్న రోగులకు ఉపయోగ పడేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. రక్తదాన అనుసంధానకర్తలుగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జగిత్యాల జిల్లా కార్యదర్శి మంచాల కృష్ణ జిల్లా కార్యనిర్వాహక కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్ రోటరీ క్లబ్ జగిత్యాల పట్టణ అధ్యక్షుడు ఎన్.రాజు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో పోలీస్ ఏఎస్ఐ అలీం హెడ్ కానిస్టేబుళ్లు తిరుపతి ఎల్లయ్య సురేష్ గట్టు శ్రీనివాస్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.




# ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేయడం హర్షణీయం



**చురకలు విలేకరి, ఎండపల్లి, అక్టోబర్ 24 :** తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులపై అమలులో ఉన్న ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేయడం హర్షణీయమని ఎండపల్లి మండల కాంగ్రెస్ నాయకుడు, ఉమ్మడి వెల్గటూర్ మండల పరిషత్ మాజీ వైస్ ఎంపీపీ మామిడిపల్లి విజయ ప్రసాద్ అన్నారు. 2018 పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ 21(3)ను సవరించే ఆర్డినెన్స్ పై పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతకం చేసి, కేబినెట్ ఆమోదం అనంతరం గవర్నర్ జిష్ణుదేవ్ వద్దకు పంపడం శుభ పరిణామమని పేర్కొన్నారు.గవర్నర్ ఈ బిల్లును ఆమోదిస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లలకు మించి ఉన్న బడుగు, బలహీన వర్గాల అభ్యర్థులు కూడా పోటీ చేసే అవకాశం లభిస్తుందని తెలిపారు. 1994లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కుటుంబ నియంత్రణకు ప్రోత్సాహకంగా ఈ నిబంధనను అమలు చేసిందని, తెలంగాణ ఏర్పడ్డాక 2018లో కె.సి.ఆర్ ప్రభుత్వం ఈ నిబంధనను కొనసాగించడం బాధాకరమని అన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఈ నిబంధనను ఎత్తి వేయాలని నిర్ణయించుకోవడం అభినందనీయమని పేర్కొంటూ, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్కలకు మామిడిపల్లి విజయ ప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్ బహుకరణ



**చురకలు విలేకరి, ధర్మపురి, అక్టోబర్ 24 :** ధర్మపురి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెంద్యాల మహేందర్ విజ్ఞప్తి మేరకు గతంలో ఈ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా పని చేసి రిటైర్ అయిన కోరిడే విశ్వనాథ శర్మ పాఠశాల అవసరాల నిమిత్తం సుమారు 20 వేల రూపాయల విలువ గల కంప్యూటర్ ను బహుమతిగా ఇచ్చారు. ఈ సందర్భంగా వారికి పాఠశాల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాత కుమారుడు కొరిడే అభిరామ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం కాసర్ల నరసింహ మూర్తి, వెంకట స్వామి, గొల్లపెల్లి గణేశ్, జాడి పద్మ, జ్యోతి, అతియా బేగం, ఆఫీస్ స్టాఫ్ సాయి, శ్రీనిధి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అక్టోబర్ (24) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని డబ్బా గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు చొరవతో మంజూరు అయిన రుపాయలు 36 వేల 5వందల విలువగల చెక్కును కరిపే సాయికుమార్ కుమారుడు అనారోగ్యం పాలవగా అధిక మొత్తంలో ఖర్చు అయినా నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి త్వరితగతిన చెక్కును తెప్పించి లబ్ధిదారులకు నేరుగా స్వగ్రామం కు వెళ్ళి సాయికుమార్ కు అందచేశారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకటరెడ్డి,మాజీ ఉపసర్పంచ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బూస రాజేశ్వర్, భూక్య రాజేందర్, వీడీసీ చైర్మన్ జాన శంకర్, కాంగ్రెస్ సినియర్ యువ నాయకులు దేశెట్టి జీవన్,దుద్దుల లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# భజరంగ్ దళ్ కార్యకర్తలపై కాల్పులు జరిపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**-బిజెపి సీనియర్ నాయకులు గుజ్జె గంగధర్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అక్టోబర్ (24) :** భజరంగ్ దళ్ కార్యకర్తలపై కాల్పులు జరిపిన వారిపై కఠిన చర్యలు తిసుకోవాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల బిజెపి సీనియర్ నాయకులు గుజ్జె గంగధర్ శుక్రవారం అన్నారు. హైదరాబాద్ శివారు పోచారం మున్సిపల్ పరిధిలో గోవులను చట్టానికి విరుద్ధంగా తరలిస్తున్న ఇబ్రహీం అనే వ్యక్తిని అడ్డుకున్న భజరంగ్ దళ్ కార్యకర్తలు సోనూ సింగ్,ప్రశాంత్ సింగ్‌పై ఏంఐఏం గుండాలు కాల్పులు జరపడాన్ని ఖండిస్తు, కాల్పులు జరిపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల ని గోవులను కాపాడుతున్న భజరంగ్ దల్ కార్యకర్తలపై కాల్పులు జరపడం సమజషం కాదని ఈలాంటి చర్యలు మళ్లీ పునరావృతం అయితే సహించలేదని అని ఆగ్రహం వ్యక్తం చేశారు.హిందువుపై కాల్పులు జరిపిన ఏంఐఏం గుండాల పై కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు గంగధర్ డిమాండ్ చేశారు.

# పోలీస్ స్టేషన్ వ్యవస్థ పై విద్యార్థులకు అవగాహన




**చురకలు, విలేఖరి,వెల్గటూర్,అక్టోబర్ 24 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ పోలీస్ స్టేషన్ లో అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగం గా శుక్రవారం స్థానిక జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల విద్యార్థు లకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ఎస్సై ఉమాసాగర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా స్టేషన్ హౌస్ ఆఫీసర్, రిసెప్షన్, లాకప్,బెల్ అఫ్ ఆర్మ్,వివెచ్ఎఫ్ సెట్, ఎఫ్ఐఆర్,డైల్100,వ్యవస్థ లపనితీరుపైవిద్యార్థులకు ఎస్సై అవగాహన కల్పించారు. పోలీస్ వ్యవస్థద్వారా ప్రజలకుఅందించే సేవలు,శాంతిభద్రతల విషయం లో పోలీస్ చేపడుతున్న చర్యల ను విద్యార్థులకు వివరించారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడు తూ విద్యార్థులుచెడువ్యసనాల కు దూరంగా ఉంటూ, క్రమశిక్షణ తో ఉన్నత విద్యను అభ్యసించి తమ భవిష్యత్ కు బంగారు బాటలు వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 50 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆన్లైన్ మోసాలతో జాగ్రత్తగా ఉండాలి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 24 :** ఆన్లైన్ మోసాలతో జాగ్రత్తగా ఉండాలి అని షీ టీం ఎస్సై లావణ్య అన్నారు.రామగుండం సి.పి ఆదేశాల మేరకు, పెద్దపెల్లి, శాంతి నగర్ లోని ట్రినిటీ డీగ్రీ కాలేజీ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం ఇంచార్జి ఎస్ ఐ లావణ్య మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్,ఎవరైనా చెడు గా మాట్లాడిన, ప్రవర్తించిన తల్లిదండ్రులకు చెప్పాలాని, మరియు వాటి నుంచి ఎలా బయటపడటం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల




రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని, సోషల్ మీడియా ప్రభావం వలన జరిగే ఇన్సిడెన్స్ గురించి, తల్లి దండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్, స్నేహలత మరియు ప్రిన్సిపాల్ నీతరెడ్డి మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కుమారుడి యాదిలో దాతృత్వం చాటిన దంపతులు

**చురకలు ప్రతినిధి కమాన్పూర్ అక్టోబర్ 24 :** చేతికందివచ్చిన చెట్టంత కొడుకును కోల్పోయిన పుట్టెడు దుఃఖంలోనూ ఓ అభాగ్య కుటుంబానికి ఆపన్న హస్తం అందించడానికి ముందుకొచ్చారు గోదావరిఖని కాకతీయ నగర్ కు చెందిన సిరిపురం శ్రీనివాస్-మమత దంపతులు. గత సంవత్సరం రోడ్డు ప్రమాదానికి గురై మరణించిన తమ కుమారుడు సిరిపురం వంశీ ప్రథమ వర్ధంతి సందర్భంగా, ఆయన స్మారకార్థం.. ప్రమాదానికి గురై అచేతన స్థితిలో ఉన్న స్థానిక గంగా నగర్ కు చెందిన మమతగిరి సతీష్ కుటుంబానికి నెలరోజులకు సరిపడా నిత్యావసర సరుకులను శ్రీనివాస్, మమత దంపతులు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు కళాకారులు మాట్లాడుతూ పుట్టెడు దుఃఖంలో కూడా కుమారుడి యాదిలో ఇతరులకు సహాయపడడం అభినందించదగిన విషయమన్నారు. ఈ నిస్సహాయ కుటుంబానికి సహాయంచేయడానికి దాతలు ముందుకు రావాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సతీష్ తల్లి శోభమ్మ, భార్య ఉమతోపాటు శ్రీనివాస్ కుటుంబసభ్యులు వాణి, కళాకారులు



మేజిక్ రాజా, కాసిపాక రాజమౌళి, బోడకుంట వెంకట్రాజం, వెంకటలక్ష్మి, మాదరి వాసు, బీరుక లక్ష్మణ్, చంద్రపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం లోపిస్తే కఠిన చర్యలు తప్పవు

**-జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య**

**చురకలు ప్రతినిధి కమాన్పూర్ అక్టోబర్ 24 :**

గ్రామాల్లో పారిశుధ్యం లోపిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య గ్రామ కార్యదర్శులను హెచ్చరించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని ఐడిఓసి సమావేశ మందిరం లో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య అధ్యక్షతన,బిల్ కలెక్టర్లు, పంచాయతీ కార్యదర్శులు మరియు మండల పంచాయతీ అధికారులుతో సమీక్షా సమావేశం నిర్వహించబడింది.



సమావేశంలో టాక్స్కలెక్షన్, సానిటేషన్, విజిబుల్ క్లీన్లినెస్, పబ్లిక్ ఇన్స్టిట్యూషన్స్ క్లీనింగ్, సేగ్రిగేషణ్ షెడ్ నిర్వహణ, ఫాగింగ్,సిటిజెన్ సర్వీసెస్,ట్రేడ్ లైసెన్సుల క్లియరెన్స్, డ్రింకింగ్ వాటర్ ఇష్యూస్,క్లోరినేషన్,రికార్డుల నవీకరణ, డిఎస్ఆర్ యాప్ వినియోగం మరియు పీఎం ఏవై వంటి అంశాలపై చర్చించబడింది.జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ,అధికారులు గ్రామస్థాయి లో శుభ్రత,వందశాతంపన్నుల వసూళ్లు మరియు ప్రజా సేవల అందజేతలో ప్రత్యేక దృష్టి పెట్టాలని,అలాగే పై ఎజెండా అంశాల అమలులోనిర్లక్ష్యం జరిగినా తీవ్రంగా పరిగణి స్తామని చెప్పటం జరిగింది.సమావేశంలో డివిజనల్ పంచాయతీ అధికారులు పెద్దపల్లి మరియు మంథని,ఈఈ హౌసింగ్ మరియు ఈఈ మిషన్ భగీరథ పాల్గొన్నారు.

# గోల్డ్ మెడల్ సాధించిన ఆనందికి సన్మానం

**చురకలు ప్రతినిధి కమాన్పూర్ అక్టోబర్ 24 :** కమాన్ పూర్ మండలం కేంద్రానికి చెందిన నల్లవెల్లి ఆనందిని శుక్రవారం పలువురు సన్మానించారు. బుధవారం గుంటూరులో ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరిగిన సౌత్ ఇండియా అండర్ 16 విభాగం 600 మీటర్స్ లో గోల్డ్ మెడల్



ఆనందిని సాధించారు. దీంతో ఆనందిని లొంక కేసారం మాజీ సర్పంచ్ ఎండి మంజూర్ గౌతమ్ శంకరయ్య రఫీక్ అహ్మద్ ఖాన్,డాక్టర్ సురేష్ తదితరులు ఘనంగా సన్మానించారు.అలాగే ఆనంది గోల్డ్ మెడల్ సాధించడం పట్ల ఆనందిని కోచ్ సుబ్బారావు అథ్లెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి గట్టయ్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కమాన్ పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డి తదితరులు అభినందించారు.

# ఘనంగా కొండ మురళి జన్మదిన వేడుకలు

**-రాస రాజేష్ ఆధ్వర్యంలో కేక్,పండ్లు పంపిణీ**



**చురకలు ప్రతినిధి, హనుమకొండ అక్టోబర్ 23 :** పరకాల మండలం కామారెడ్డి పల్లి గ్రామంలో కొండా మురళి వీరాభిమాని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రాస రాజేష్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కొండా అంటేనే మాకు అండ అని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకునే మహోన్నత వ్యక్తి,మనసున్న మంచి మా నాయకుడు కష్టసుఖాల్లో కార్యకర్తలకు అండగా ఉన్న కొండా మురళి అన్న ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ గ్రామస్తులతో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొండా యువసేన కార్యకర్తలు కొయ్యల అనిల్ కుమార్ కొమ్మిడి మధుకర్ రెడ్డి చిర్ర భద్రయ్య చిర్ర రాజయ్య గోశాల ప్రవీణు పాత రాజు ఎండి గఫర్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల ప్రారంభం



**చురకలు విలేఖరి వీణవంక అక్టోబర్ 24 :** వీణవంక మండలంలోని మహిళా సంఘాలు ఐకెపి ఆధ్వర్యంలో వీణవంక,కనపర్తి, బ్రాహ్మణపల్లి, ఇప్పలపల్లి గ్రామాలలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను తహశీల్దార్ అనుపమ, ఎంపీడీవో శ్రీధర్ లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని అమ్మి మద్ద ధర పొందాలని కోరారు.దళారులు నమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు.ఏ గ్రేడ్ 2389 సాధారణ ధర 2369 పొందాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో సిసిలు,సెంటర్ ఇన్చార్జిలు,ఏఈఓ రైతులు హమాలీలు పాల్గొన్నారు.

# నేరాలు నియంత్రణలో సీసీ కెమెరాలు ఎంతో తోడ్పడుతాయి



**చురకలు విలేఖరి వీణవంక అక్టోబర్ 24 :** వీణవంకమండలం హిమ్మత్ నగర్ లో ఏర్పాటు చేసి 7 సీసీ కెమెరాలను ఏసీపీ మాధవి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామస్తులు సహకారం తో సీసీ కెమెరా ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఒక్క సిసి కెమెరా 100 మంది తో సమానం అన్నారు. ఇందులో 3 సోలార్ కెమెరా,4 సాధారణ కెమెరాల ను గ్రామంలోని ప్రధాన కూడలి మొత్తం ఏర్పాటు చేయడంతో నేరాలను నియంత్ర చేయవచ్చని పేర్కొన్నారు. వీరి వెంటజమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మీనారాయణ ఎస్ఐ తిరుపతి ఉన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో ఆర బెట్టిన ధాన్యం వర్షంపాలు

**-ఆరబెట్టి ఆరబెట్టి ఛస్తున్నాము**
**-లబోదిబో మంటున్న రైతులు**





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 24 :** ఆరబెట్టిన వరి ధాన్యం వర్షం నీటికి తడిసి పోయింది.ఆరబెట్టి ఆరబెట్టి చస్తున్నామని రైతులు లబోదిబో మంటున్నారు రైతులు కొన్ని చోట్ల నీటిలో ధాన్యం కొట్టుకు పోయింది. ఆరుగాలం శ్రమించి పండించిన పంట వర్షం మూలంగా నీటిపాలు కావడంతో ఆరబెట్టి ఆరబెట్టి చస్తున్నాము అంటూ లబోదిబోమంటున్నా రైతులు రైతులు ఎల్లారెడ్డిపేట మండలంలోని గొల్లపల్లి, బొప్పా పూర్,ఎల్లారెడ్డిపేటతో పాటు పలు గ్రామాలలో శుక్రవారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి కొనుగోలు కేంద్రాలలో రైతులు ఆరబెట్టుకున్న వరి ధాన్యం తడిసి పోయింది.మాయిశ్చర్ వచ్చే సమయానికి బారి వర్షం రైతులకు తీవ్ర నష్టం కలిగించింది.ఆకాశం మేఘావృతం అయ్యి ఒక్క సారిగా కురిసిన వర్షానికి తమ పంట తగువకుండా పరదాలు కప్పు కోవడానికి రైతులు నానా ఇబ్బందులు పడ్డారు.రైతుల ఇబ్బందులు ఎవరికి పట్టవని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

# ట్రాక్టర్ ట్రాలినీ ఢీ కొట్టి యువకుడి దుర్మరణం

**-కేసు నమోదు చేసిన పోలీసులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 24 :** ఎల్లారెడ్డి పేట మండలం రాచర్ల బొప్పాపూర్ శివారులోని సత్య పీర్ల దర్గా సమీపంలో సిరిసిల్ల కామారెడ్డి ప్రధాన రహదారి పై ట్రాక్టర్ ట్రాలీని తన ద్విచక్ర వాహనంతో వెనుక నుండి ఢీకొట్టి గజసింగవరం గ్రామానికి చెందిన శివరాత్రి శ్రీను అనే యువకుడు దుర్మరణం చెందినట్లు ఎల్లారెడ్డిపేట ఎస్ఐ రాహుల్ రెడ్డి తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం గంభీరావుపేట మండలంలోని గజసింగవరం గ్రామానికి చెందిన శివరాత్రి శ్రీను తన గ్లామర్ బైక్ పై ఎల్లారెడ్డి పేటకు వస్తుండగా సత్యపీరీల దర్గా మూల మలుపు వద్ద ఉదయం పదిగంటలకు తన ముందు వెళుతున్న ట్రాక్టర్ ట్రాలీని డి కొట్టాడు. తలకు బలమైన గాయాలు కావడంతో 108 అంబులెన్స్ లో సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా శ్రీను అప్పటికే మరణించినట్లు ఆసుపత్రి డాక్టర్లు ధృవీకరించడంతో మృతిని సోదరుడు శివరాత్రి నర్సయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ రాహుల్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కేకే మహేందర్ రెడ్డి కుమారుడి వివాహానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

**-నూతన వధూవరులను ఆశీర్వదించిన సీఎం రేవంత్ రెడ్డిపోలూరు మంత్రులు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కా పోలూరు మంత్రులు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 24 :** సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి కుమారుడు విపుల్ రెడ్డి వివాహ మహోత్సవం అనూషతో హైదరాబాద్ హిమాయిత్ సాగర్‌లోని ఆనంద కన్వెన్షన్‌హల్‌లో శుక్రవారం అంగరంగ వైభవంగా జరగగా తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,పంచాయతీ రాజ్ శాఖమంత్రి సీతక్క,ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్,బిజెపి చేవెళ్ల ఎంపీ కొండవిశ్వేశ్వర్ రెడ్డి,మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,చొప్పదండి శాసన సభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు,ఎమ్మెల్సీ కోదండరాం, ఆంధ్ర ప్రదేశ్ మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ దేవులపల్లి అమర్, సిరిసిల్ల సెస్ సంస్థ అధ్యక్షులు చిక్కాల రామారావు,ఏఎంసి చైర్మన్ షేక్ సాబేరా బేగం,వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి సెస్ డైరెక్టర్ వరుస కృష్ణ హారి, జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి,మాజీ జెడ్పిటిసి సభ్యులు మట్ట వెంకటేశ్వర రెడ్డి,గుండం నర్సయ్య,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య,, ఎల్లారెడ్డిపేట గంభీరావుపేట్మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి హమీద్, ఎల్లారెడ్డిపేట అశ్విని ఆసుపత్రి వైద్యులు జి సత్యనారాయణ స్వామి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య చక్రధర్ రెడ్డి,నేవూరి వెంకట్ రెడ్డి, బొప్ప దేవయ్య ,బందారి బాల్ రెడ్డి,నంది కిషన్,రవిందర్ గుప్తా, ఎల్లారెడ్డిపేట్ గంభీరావుపేట్, ముస్తాబాద్ వీర్నపల్లి,సిరిసిల్ల మండలాల నుంచి కాంగ్రెస్, బిజెపి టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, పోలీస్ అధికారులు న్యాయవాదులు అధికారులు జర్నలిస్టులు వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరును ఆశీర్వదించారు,

# పోలీస్ అమరవీరులకు కొవ్వొత్తులతో నివాళి



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం అక్టోబర్ (24) :** పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని స్థానిక కూడలి వద్ద పోలీస్ స్టేషన్ వరకు గ్రామ ప్రదాన విదులలో కొవ్వొత్తులతో ర్యాలి నిర్వహించారు.అనతరం అమరుల కు నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్ ఐ అనిల్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులకు గుర్తుగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21వ తేదీన పోలీస్ అమరవిరుల దినోత్సవం జరుపుకుంటు వారికీ నివాళులర్పిస్తామని వారి పెరున వారోత్సవాలు జరుపుతమన్నారు. మండల కేంద్రానికి చెందిన యువకులు ,పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కమాన్‌పూర్ పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 24 :** శుక్రవారం కమాన్ పూర్ పోలీస్ స్టేషన్లో స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు ఓపెన్ హౌస్ నిర్వహించారు. పోలీస్ స్టేషన్లో వచ్చిన ఫిర్యాదులు ఎవరికి సమర్పించాలి ఎలా సమర్పించాలి పేర్కొన్నారు. అలాగే గతంలో తుపాకులు ఎలా వాడాలి అనే విషయంపై ఎస్సై కొట్టే ప్రసాద్ వివరించారు. పోలీస్ స్టేషన్ లోని లాకప్ గది ఎస్ఐ గది చూయించారు.పాటు కేసుల వివరాలను విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో రేణుక తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఆదాయ ఖర్చుల వివరాలు తెలియజేయండి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (పాలకుర్తి) అక్టోబర్ 24 :** పాలకుర్తి మండలం రానాపూర్ గ్రామపంచాయతీలో గత ఐదు సంవత్సరాల సర్పంచ్ కాలంలో ఆదాయ మరియు ఖర్చుల వివరాలు తెలియజేయాలి అని ఎంపీడీవోకు రానాపూర్ హరిజన మత్స్యకార సహకార ఉపాధ్యక్షుడు చంటి తిరుపతి ఎంపీడీవోకు సమాచార హక్కు చట్టం కింద తెలియజేయాలని పత్రాన్ని అందజేశారు. 2019 నుండి 2024 వరకు గ్రామపంచాయతీలో ఉపాధి హామీ మరియు ఇతరత్రా నిధుల వివరాలను రాబడి మరియు ఖర్చుల వివరాలను తెలియజేయాలని ఆ సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేశారు.

## లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు తప్పవు

**-జిల్లా వైద్యాధికారిని వాణిశ్రీ**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 24 :** లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్యాధికారిని వాణిశ్రీ హెచ్చరించారు. శుక్రవారంజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి.వాణిశ్రీ పెద్దపెల్లి పట్టణములో గల స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. డా. ప్రసాద్ మెమోరియల్ లీలావతి నర్సింగ్ హెూమ్, శ్రీదేవి హాస్పిటల్, రమ హాస్పిటల్ ల యందు గల స్కానింగ్ కేంద్రాల ను పరిశీలించారు. రిజిస్టర్డ్ గైనకాలజిస్ట్ యే స్కాన్ లు చేస్తున్నారా, గర్భిణీ లకు స్కాన్ చేసిన వివరాలు రికార్డ్స్ యందు మరియు ఫారం ఎఫ్ యందు సరిగా నమోదు చేయు చున్నారా లేదా అని పరిశీలించారు. స్కానింగ్ కేంద్రాలలో "లింగ నిర్ధారణ చేయబడదు,ఇక్కడ ఆడ మగ అని చెప్ప బడదు" అని బోర్డ్ లు ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆడ పిల్లలు తక్కువగా పుడుతున్నారు అని, లింగ నిర్ధారణ ద్వారా గర్భస్థ శిశువు ఆడ పిల్ల అని తెలుసుకొనే ప్రయత్నం చేయ కూడదు అని, అది చట్ట ప్రకారం నేరం అని అన్నారు. లింగ నిర్ధారణ చేసిన వారికి, అడిగిన వారికి చట్ట ప్రకారం 3 సంవత్సరాలు జైలు శిక్ష 10 వేల రూపాయలు జరిమానా విధించ బడును అని అన్నారు. పుట్ట బోయే పిల్లలు ఆడ అయినా మగ అయిన సమానమే అని అన్నారు. ఆడ వారు అన్ని రంగాలలో రాణిస్తున్నారు అన్నారు. సంతానం లేని వారి సంఖ్య ఒక వైపు పెరుగుతూ ఉంటే, ఆడ పిల్లలు వద్దు అనుకోవడం మహా పాపం అని అన్నారు. యే స్కాన్ కేంద్రంలో నైనా లింగ నిర్ధారణ చేసినట్టు రుజువు అయితే కఠినమైన శిక్ష పడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంట వైద్య అధికారీ డా. లక్ష్మీ భవానీ, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఎస్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

## -ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాంనర్సింహారెడ్డి



**చురకలు విలేకరి, ధర్మపురి, అక్టోబర్ 24 :** విద్యార్థిని, విద్యార్థులు చేడు వ్యసనాలకు దూరంగా ఉంటూ కష్టపడి చదువుకోవాలని ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాం నర్సింహారెడ్డి సూచించారు.శుక్రవారం ధర్మపురి పోలీస్ స్టేషన్‌లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని, ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాంనరసింహారెడ్డి ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు.ధర్మపురి జెడ్పిహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్‌లోని ఎస్‌హెచ్ఓ కార్యాలయం,రిసెప్షన్ సెంటర్,లాకప్, బెల్ ఆఫ్‌ఆర్మ్స్, విహెచ్‌ఎఫ్ సెట్,డయల్ 100సేవల పనితీరును సిఐ చూపెడుతు వివరించారు.ఈ సందర్భంగా ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎలపాటి రాం నరసింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థినులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి,క్రమశిక్షణతో ఉన్నత విద్యను అభ్యసించి మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి ఎస్సై లు పులిచెర్ల ఉదయకుమార్, మిర్యాల రవీందర్, విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మక్కల కొనుగోలు పరిమితిని సడలించాలి



**చురకలు విలేకరి, రాయికల్, అక్టోబర్ 24 :** ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్మేందుకు కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకెళ్తే ఎకరాకు 18 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేస్తామని మక్క రైతులకు ఆంక్షలు విధించడం అన్యాయమని రైతు నాయకులు మాజీ కౌన్సిలర్ తురగ శ్రీధర్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయం పై మండి పడ్డారు.శుక్రవారంమక్కల కొనుగోలు ఎకరానికి 18 క్వింటాళ్ల పరిమితిని సడలించి 30 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయాలని వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్‌కు మక్క రైతులతో కలిసి వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఎకరానికి 30 నుండి 35 క్వింటాళ్ల వరకు మక్కలు పండిస్తారని రాష్ట్ర ప్రభుత్వం మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రంలో ఎకరానికి 18క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామని ఆంక్షలు విధించడం అన్యాయం అన్నారు.ఆంక్షలతో మక్క రైతులు దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వాపోయారు.కొనుగోలు కేంద్రం ప్రారంభించినప్పటికీ మార్కెట్ యార్డ్‌లోని రైతులు ధాన్యం నిలువచేసే ప్రాంతంలో చదును చేయకపోవడంతో రేపుగా పెరిగిన పిచ్చి మొక్కలతో టార్పాలిన్ కవర్ చినిగి ధాన్యం నేలపాలవుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు .మార్కెట్ కమిటీ చైర్మన్,కార్యదర్శి కనీసం మార్కెట్ యార్డ్ ప్రాంతం పిచ్చి మొక్కలు తొలగించి చదును చేయకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం.ఈ కార్యక్రమంలో రైతు నాయకులు సుతారి తిరుపతి, బోడగం రాజు,బోడగం రాము,నీలి రాములు,కిరణ్ రెడ్డి,నరేష్, నవీన్ రెడ్డి,మల్లారెడ్డి పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ అక్టోబర్ 24 :** హుజురాబాద్ మండలంలోని రాంపూర్ గ్రామంలో శుక్రవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం హుజురాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (సింగిల్ విండో) చైర్మన్ ఎడవెల్లి కొండారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు.దళారులకు అమ్మితే ధర రాకపోవడంతో పాటు,డబ్బులు కూడా చెల్లించడంలో మోసం జరగవచ్చని,అలాగే తూకంలో కూడా మోసం జరిగి నష్టపోతారని ఆయన తెలిపారు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యానికి మద్దతు ధర రావాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని కోరారు. తద్వారా రైతులకు సరైనధర లభించడంతోపాటు, డబ్బులు కూడా సమయానికి వస్తాయని తెలిపారు.ప్రతి సీజన్లో హుజురాబాద్ సింగిల్ విండో ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు రైతుల కోసం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.అకాల వర్షాలు కురుస్తున్నందున రైతులు కోతలు త్వరగా పూర్తి చేసుకోవాలని,కల్లాల వద్ద టర్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని కోరారు. ఒకటి రెండు రోజుల్లో ఎండ వస్తే ధాన్యం ఆరబోసుకోవాలని తద్వారా ధాన్యంలో తేమశాతం తగ్గి రైతులకు ధర ఎక్కువ లభించే అవకాశం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ఉపాధ్యక్షులు ముద్రబోయిన శంకర్,గూడూరి ప్రభాకర్ రెడ్డి, బొడ్డు అనసూయ,దండ భాస్కర్ రెడ్డి, యాళ్ల సుజాత,గోస్కుల శ్రీనివాస్, ప్రతాప ఆంజనేయులు,నరెడ్ల మధుసూదన్ రెడ్డి,సంఘాల రవీందర్, సిరికొండ లింగారావు,లోకిని సాయిలు, మూగల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

# మాకూ.. ఉపాధి కల్పించండి...



## ఇసుక క్వారీ దగ్గర కొత్తపల్లివాసుల నిరసన

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ అక్టోబర్ 24 :** తమ గ్రామంలో ఏర్పాటుచేసిన ఇసుక క్వారీలో ఉపాధి కల్పించాలని కోరుతూ కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామస్తులు రెండు రోజులుగా నిరసన తెలుపుతున్నారు.రాష్ట్రంలోని జలాశయాల్లో పేరుకున్న పూడికను తీసేందుకు నిర్ణయించిన రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఎండీని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికచేసిన విషయం తెలిసిందే.అయితే ఈ కాంట్రాక్టు ఏథర్ కంపెనీ చేజిక్కించుకొని, ఆరునెలల క్రితం పనులు ప్రారంభించింది. దాదాపు 20ఏళ్లపాటు ఆ కంపెనీ ఇక్కడ పనులు చేపట్టే అవకాశముండగా, కొత్తపల్లి గ్రామస్తులు అందులో తమకు పనులు కల్పించాలని కోరుతూ ఇటీవల కంపెనీ ప్రతినిధులను కోరగా, వారు తిరస్కరించడంతో గ్రామస్తులు నిరసన బాటపట్టారు.

**స్థానికేతరులకే ఉద్యోగాలు..**

తమ గ్రామస్తులకు కాకుండా ఇతర గ్రామాల వారిని పనికి కుదుర్చుకోవడం పలు అనుమానాలకు తావిస్తోందని కొత్తపల్లివాసులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై కేంద్ర హోంశాఖా సహాయమంత్రి బండి సంజయ్, మంత్రి పొన్నంతో పాటు కలెక్టర్, మైనింగ్ అధికారులకు వినతిపత్రం అందించనున్నట్లు చెప్పారు.

# బాధిత కుటుంబానికి మంత్రి పరామర్శ



**చురకలు, విలేఖరి,వెల్గటూర్,అక్టోబర్ 24 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం రాంనూర్‌కు చెందిన బిడారి శ్రీకాంత్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెంద గా విషయం తెలుసుకున్నరాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌శుక్రవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.అన్ని విధాల కుటుంబానికి సహాయం అందేలా చర్యలుతీసుకుంటామని భరోసాకల్పించారు. మంత్రితో పాటు మండల, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పేకాటరాయుళ్ల అరెస్టు

**చురకలు విలేకరి, ధర్మపురి,అక్టోబర్ 24 :** ధర్మపురి మండలంలోని దమ్మన్నపేట గ్రామ శివారులో గల ఒక తోటలో పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంతో గురువారం సాయంత్రం ధర్మపురి ఎస్సై ఉదయ్ కుమార్ తన సిబ్బందితో దాడి చేసి పేకాట ఆడుతున్న 9 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.33,200లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ఉదయ్ తెలిపారు. జూదం ఆడితే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అత్యాచారం కేసులో నిందితునికి 20 ఏళ్ల జైలుశిక్ష

**చురకలు ప్రతినిధి, జగిత్యాల,అక్టోబర్ 24 :** కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో మానసిక వికలాంగురాలై మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన కేసులో నిందితుడు ఠాకూర్ అర్వింద్ సింగ్ కు 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష,రూ.5వేల జరిమానా విధిస్తూ,బాధిత మైనర్ బాలికకు రూ.4 లక్షల పరిహారం అందించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.రత్న పద్మావతి శుక్రవారం తీర్పు వెలువరించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మైనర్ బాలికపై ఠాకూర్ అర్వింద్ సింగ్ అనే వ్యక్తి అత్యాచారానికి పాల్పడగా, అప్పటి కోరుట్ల సీఐ రాజశేఖర్ రాజు, ఎస్ఐ సురేందర్ రెడ్డిలు ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. నిందితుడు ఠాకూర్ అర్వింద్ సింగ్ను కోర్టులో హాజరుపర్చగా, ఈ కేసును విచారించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.రత్న పద్మావతి నిందితునిపై నేరం రుజువు కావడంతో ఠాకూర్ అర్వింద్ సింగ్ కు 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.5వేల జరిమానా విధిస్తూ, బాధిత మైనర్ బాలికకు రూ.4లక్షల పరిహారం అందించాలని తీర్పు వెలువరించారు.ఈ కేసులో నిందితునికి జైలుశిక్ష పడడంలో కృషి చేసిన పిపి చీటి రామకృష్ణారావు, విచారాణాధికారి సీఐ రాజశేఖర్రాజు, ఎస్ఐ సురేందర్రెడ్డి, సిఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ మహేష్, సిఎంఎస్ కానిస్టేబుళ్లు శ్రీధర్, కిరణ్ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

# ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**చురకలు, విలేఖరి,వెల్గటూర్, అక్టోబర్ 24 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలో నిర్వహిస్తున్న పశువుల గాలికుంటు నివారణ టీకాల ఉచిత పశువైద్య శిబిరా లనుపాడిరైతులుసద్వినియోగం చేసుకోవాలనిమండలపశువైద్య అధికారిని పి శ్రీప్రియ కోరారు. శుక్రవారం ముత్తునూర్ గ్రామం లో 200 పశువులకుఉచితంగా గాలికుంటు నివారణ టీకాలను వేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి. మాజీ ఎంపీటీసీ అనుమాల మంజుల పశు వైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# వెలిచాల రాజేందర్‌రావు బలపరుస్తున్న ప్యానెల్ దే విజయం ఖాయం

**-అర్బన్ బ్యాంక్ అభివృద్ధికి దోహదపడదాం**
**-జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్**
**-అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో చరిత్ర తిరగరాస్తాం**
**-గెలిచిన పాలకవర్గం నీతిమంతంగా పనిచేస్తుంది**
**-కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**



**చురకలు ప్రతినిధి కరీంనగర్, అక్టోబర్ 24 :** కరీంనగర్ అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు బలపరుస్తున్న ప్యానల్ అభ్యర్థులు విజయం సాధించడం ఖాయమని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. కరీంనగర్ అర్బన్ బ్యాంకు ను ఒక మాడల్‌గా తీర్చిదిద్దాలని రాజేందర్ రావ్ కంకణం కట్టుకున్నారని ఆయన నిర్ణయాన్ని అర్బన్ బ్యాంకు ఖాతాదారులు గౌరవిస్తూ ఆయన బరపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలని కోరారు. జగిత్యాలలోని ఎమ్మెల్యే స్వగృహంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్‌రావు అర్బన్ బ్యాంకు ప్యానల్ అభ్యర్థులతో కలిసి ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో ప్రచారము, పార్టీ అభ్యర్థుల విజయానికి చేపట్టాల్సిన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో వెలిచాల రాజేందర్ రావు బలపరుస్తున్న ప్యానల్ అభ్యర్థులకు తన సంపూర్ణ మద్దతు ఇస్తున్నానని ఎమ్మెల్యే ప్రకటించారు. జగిత్యాల నియోజకవర్గం నుంచి తరఫున ఇద్దరు అభ్యర్థులను ప్రతిపాదించారు. ప్యానల్ అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో గెలుపొందేలా తన శాయా శక్తుల కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వెలిచాల రాజేందర్ రావు ఒక విజన్ ఉన్న నాయకుడు అని మంచి అభ్యర్థులను ఎంపిక చేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వీరందరిని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. అర్బన్ బ్యాంకు సభ్యులందరినీ వ్యక్తిగతంగా కలుస్తూ వారి ఓటు మన ప్యానల్ అభ్యర్థులకు వేసేలా అందరం కలిసికట్టుగా ముందుకు వెళ్దామని పేర్కొన్నారు. కరీంనగర్ అర్బన్ బ్యాంకు అభివృద్ధికి దోహదపడదామనీ, రాష్ట్రం లోనే ఒక మంచి పేరు తీసుకొద్దామని పేర్కొన్నారు. జగిత్యాల తో పాటు కరీంనగర్లో అభ్యర్థుల గెలుపునకు వ్యక్తిగతంగా తన శాయాశక్తుల కష్టపడి పని చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

**జగిత్యాల ఎమ్మెల్యే కు సంజయ్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు..**

జగిత్యాల నుంచి మెరికలు లాంటి ఇద్దరు కాపు యువకులను ప్రతిపాదించడం హర్షనీయం.. అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో చరిత్ర తిరగరాస్తాం. మా ప్యానల్ భారీ మెజార్టీతో విజయం సాధించబోతుంది.

**గెలిచిన పాలకవర్గం నీతిమంతంగా పనిచేస్తుంది..**

**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**

కరీంనగర్ అర్బన్ బ్యాంకు ప్యానల్ కోసం ఇద్దరు మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన మెరికాల్లాంటి ఇద్దరు యువకులను జగిత్యాల నుంచి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రతిపాదించడం పట్ల కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు సంతోషం వ్యక్తం చేశారు. కరీంనగర్ ప్యానల్ గెలుపునకు ప్రత్యేకంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే చెప్పడం హర్షనీయమన్నారు. అలాగే తమ ప్యానల్ కు సపోర్టుగా నిలిచినందుకు మరోసారి కృతజ్ఞతలు తెలిపారు. అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో చరిత్రను తిరగరాస్తామనీ, తమ ప్యానల్ అభ్యర్థులు భారీ మెజార్టీతో విజయం సాధించబోతున్నారనీ తెలిపారు. అర్బన్ బ్యాంకు సభ్యులంతా నీతిమంతమైన, నిజాయితీమంతమైన సేవలందించే కొత్త పాలకవర్గానికి పట్టం కట్టేందుకు నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. కరీంనగర్ అర్బన్ బ్యాంకును తెలంగాణ రాష్ట్రంలోనే అత్యుత్తమ బ్యాంకుగా నిలబెడతామని చెప్పడమే కాదు చేసి చూపిస్తామని రాజేందర్ రావు స్పష్టం చేశారు. బ్యాంకు సభ్యులకు ఖాతాదారులకు ఎవరి పనితనం ఏమిటో స్పష్టంగా తెలుసు అనీ, వారు తమ ప్యానల్ అభ్యర్థులను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. తాను బలపరుస్తున్న ప్యానల్ అభ్యర్థులకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సంపూర్ణంగా మద్దతు ప్రకటించడం పట్ల రాజేందర్‌రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే ముందుకొచ్చి స్వయంగా తమ ప్యానెల్ కు మద్దతు ప్రకటించడం ఎంతో బలాన్ని ఇచ్చిందని రాజేందర్‌రావ్ ఆనందం వ్యక్తం చేశారు. నవంబర్ 1న జరిగే అర్బన్‌బ్యాంక్ ఎన్నికల్లో ఖాతాదారులు సభ్యులు తమ ప్యానెల్ అభ్యర్థులకు ఓటు వేసి భారీమెజార్టీతో గెలిపించాలని రాజేంద్రరావు కోరారు. ఈ సమావేశంలో వెలిచాల రాజేంద్రరావు బలపరుస్తున్న ప్యానల్ అభ్యర్థులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రండి... కలిసి అద్భుతాలు ఆవిష్కరిద్దాం

**-ఉమ్మడిగా పరిశోధనలు, సంయుక్త ప్రాజెక్టులు చేపడదాం**
**-ఆస్ట్రేలియా పర్యటనలో మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక భేటీ**




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 24 :** అడ్వాన్స్డ్ టెక్నాలజీస్, గ్లోబల్ హెల్త్ ఇన్నోవేషన్, లైఫ్ సైన్సెస్, బయో టెక్నాలజీ, మెడికల్ డివైసెస్, సస్టైనబుల్ ఇంజనీరింగ్, క్రిటికల్ మినరల్స్ రీసెర్చ్ తదితర రంగాల్లో వినూత్న ఆవిష్కరణల కోసం తెలంగాణ తో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని మెల్‌బోర్న్‌లోని ప్రఖ్యాత 'మోనాష్' యూనివర్సిటీ ప్రతినిధులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆహ్వానించారు. ఇక్కడి ప్రముఖ విద్యా సంస్థలను భాగస్వామ్యం చేస్తూ జాయింట్ రీసెర్చ్ ప్రోగ్రామ్స్, ప్రాజెక్టులు, ఫ్యాకల్టీ, స్టూడెంట్ ఎక్స్ఛేంజ్‌లు, కో-ఇన్నోవేషన్ ఇనిషియేటివ్స్ ను చేపట్టాలని కోరారు. ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా ఆయన శుక్రవారం మెల్బోర్న్ లోని ప్రఖ్యాత 'మోనాష్'యూనివర్సిటీని సందర్శించారు. అనంతరం ఉమ్మడి పరిశోధన, ఇన్నోవేషన్ బేస్డ్ కొలాబరేషన్, అకడమిక్ ఎక్స్ఛేంజ్ , స్టార్టప్ ల భాగస్వామ్యం తదితర అంశాలపై యూనివర్సిటీ ప్రతినిధులతో చర్చించారు. అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా తెలంగాణను 'గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్ గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. భారత్ ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, ఏఐ ఇన్నోవేషన్ హబ్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ క్వాంటం కంప్యూటింగ్, తెలంగాణ డేటా ఎక్స్ఛేంజ్, టీ హబ్, టీ వర్క్స్ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్రంలో వినూత్న ఆవిష్కరణలు, పరిశోధనలకు ఈ భాగస్వామ్యం మరింత ఊతమిస్తుందని మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. "గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్" మారేందుకు అవసరమైన ఎకో సిస్టం కలిగిన తెలంగాణ లాంటి రాష్ట్రాలతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నట్లు యూనివర్సిటీ అకడమిక్ అఫైర్స్ వైస్-ప్రోవోస్ట్ ప్రొఫెసర్ మ్యాథ్యూ గిలెస్పీ వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఉమ్మడి పరిశోధనలు, సంయుక్త ప్రాజెక్టులను చేపట్టేందుకు వీలుగా రోడ్ మ్యాప్ ను సిద్ధం చేసుకుంటామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీన్ రీసెర్చ్ ప్రొఫెసర్ లే హై వూ, డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ క్రిస్టోఫర్ థామ్సన్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థిని మృతదేహంతో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ధర్నా

**-విద్యార్థిని మృతదేహాన్ని చేతులతో మోసుకెళ్లిన ఎమ్మెల్యే కౌశిక్**
**-గురుకుల విద్యార్థిని ఆత్మహత్యతో.. హుజురాబాద్లో ఉద్రిక్తత**
**-కోటి రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించాలని కౌశిక్ డిమాండ్**
**-ఇది ప్రభుత్వ హత్య కౌశిక్ ఆరోపణ**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ అక్టోబర్ 24 :** భీమదేవరపల్లి మండలం వంగర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన విద్యార్థిని శ్రీ వర్షిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం హుజురాబాద్లో ఉద్రిక్తతకు దారితీసింది. శ్రీ వర్షిని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తీసుకువచ్చారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ ప్రచారంలో ఉన్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి విద్యార్థిని మృతి వార్త తెలుసుకొని హుటాహుటిన హుజురాబాద్కు చేరుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులను ఓదార్చారు. పోస్టుమార్టం అనంతరం విద్యార్థిని మృతదేహాన్ని తన చేతులతో పట్టుకొని అంబేద్కర్ కూడలికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. అంబేద్కర్ కూడలి వద్ద కౌశిక్.. విద్యార్థిని మృతదేహంతో గంటసేపు ధర్నా రాస్తారోకో నిర్వహించారు. పోలీసులు కౌశిక్ ను ఆపే ప్రయత్నం చేసిన ఆయన ఆగలేదు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది. పెద్ద ఎత్తున బి ఆర్ ఎస్ కార్యకర్తలు ఈ సందర్భంగా కౌశిక్ వెంట ఉన్నారు. తదనంతరం పోలీసులు నచ్చజెప్పడంతో కౌశిక్ ధర్నాను విరమించారు. బాలిక మృతదేహాన్ని ఆమె స్వగ్రామమైన రాంపూర్ కు తరలించారు.

**ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్య : ఎమ్మెల్యే కౌశిక్**

వంగర గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న శ్రీ వర్షిని ది ముమ్మాటికి ప్రభుత్వ హత్యనని, వెంటనే ప్రభుత్వం కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరోపించారు. హుజరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ కూడా ధర్నా చేసిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రిన్సిపాల్ దొంగ చాటుగా ఫుడ్ తో పాటు ఇతర వస్తువులను బయటికి తరలించడాన్ని విద్యార్థిని వర్షిని చూసిందని, అప్పటినుండి ప్రిన్సిపాల్ ఆమెను వేధిస్తున్నాడని, పగబట్టాడని కౌశిక్ ఆరోపించారు. ఉదయం 6:30 నిమిషాలకు తల్లిదండ్రులు వర్షినితో ఫోన్లో మాట్లాడారని.. కానీ గంటలోపు వారు అక్కడికి చేరుకునేసరికి ఆత్మహత్య చేసుకుందని చెప్పారని అన్నారు. విద్యార్థిని మానసిక పరిస్థితి బాగాలేదని తెలిసి కూడా ప్రిన్సిపాల్ సిబ్బంది ఆమెను ఎందుకు పట్టించుకోలేదని ఆయన ప్రశ్నించారు. చదువుల్లో వర్షిని అత్యంత ప్రతిభ కనబరిచి ఇటీవల కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసలు కూడా అందుకుందని గుర్తు చేశారు. ప్రిన్సిపాల్ సిబ్బంది ఈ విషయంలో కనీసం బాధ్యతలేకుండా వ్యవహరించారని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చేతులు జోడించి చెబుతున్న ఇంకా ఎంతమంది చనిపోవాలి? పగ ఉంటే కక్ష ఉంటే నా మీద, కేటీఆర్, హరీష్ రావు మీద, కేసీఆర్ మీద తీర్చుకోండి కానీ విద్యార్థుల మీద కాదు అని ఆయన ఆవేశంగా అన్నారు. ఇప్పటికే చాలామంది చాలా చోట్ల గురుకుల పాఠశాలల విద్యార్థులు మరణించారని ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన చదువు అందాలనే ఉద్దేశంతో ఆనాడు కేసీఆర్ ముఖ్యమంత్రిగా గురుకుల పాఠశాలలను ప్రారంభించారని ఒక్కో విద్యార్థి మీద నెలకు రూ 1.25 లక్షలు ఖర్చు చేశారని గుర్తు చేశారు. నిరుపేద విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆర్డీవోలు కలెక్టర్లు కావాలని కెసిఆర్ అనుకున్నారని, కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థులను చంపుతోందని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. విద్యాశాఖమంత్రి లేదని, ముఖ్యమంత్రి విద్యాశాఖ మంత్రిగా ఉన్నారని, బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గం లోనే ఇలాంటి పరిస్థితి ఉందని ఆయన విమర్శించారు. ఈ సందర్భంగా కౌశిక్ వెంట ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, సురేందర్ రెడ్డి, గందె శ్రీనివాస్, కొండల్ రెడ్డి, ఇమ్రాన్, అజ్మతుల్లా ఖాన్, పూర్ణచందర్, తదితరులు ఉన్నారు.

